RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు



-8లో



-8లో

## కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :195 | మంగళవారం 31 మార్చి 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

# కాంగ్రెస్, భాజపాల మధ్య పెట్రో మంట

## తెలంగాణ సభాపర్వం



- తెలంగాణకు కేంద్రం తీరని అన్యాయం: జూపల్లి
- కేంద్రం తగ్గించింది రాష్ట్రం మాటేంటి?: పాయల్ శంకర్
- ఎన్నికల్లో లబ్ధి కోసమే తాత్కాలిక నిర్ణయం: పొన్నం

**హైదరాబాద్:,మనసాక్షి:** తెలంగాణ వ్యాట్ సవరణ బిల్లుపై అధికార కాంగ్రెస్, భాజపాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు చోటుచేసుకున్నాయి. పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం ఎక్సైజ్ డ్యూటీని భారీగా తగ్గించిందని.. తెలంగాణ సర్కారు వ్యాట్ ఎందుకు తగ్గించడం లేదని భాజపా శాసనసభపక్ష ఉపనేత పాయల్ శంకర్ ప్రశ్నించారు. 'పెట్రోల్, డీజిల్‌తో రైతు జీవితం ముడిపడి ఉంది. వీటిని రాష్ట్రంలో జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తే బాగుంటుంది' అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లు తీవ్రంగా స్పందించారు. ఎన్నికలు జరుగుతున్న నాలుగు రాష్ట్రాల్ని దృష్టిలో పెట్టుకునే కేంద్రం తాత్కాలిక నిర్ణయం తీసుకుందని పొన్నం విమర్శించారు. తగ్గించిన ధరల్ని ఏడాదిపాటు పెంచకుండా ఉంటారా? అని సవాల్ విసిరారు. పాయల్ శంకర్ స్పందిస్తూ.. 'తెలంగాణలో పెట్రోల్ ధర లీటర్‌కు రూ.107.46 ఉంది. ఎన్నికల్లేని రాష్ట్రాలు ఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.94.60, దిల్లీలో రూ.94.70, ఉత్తరాఖండ్‌లో రూ.93.40 మాత్రమే ఉంది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 20% తగ్గించింది కదా?' అని ప్రశ్నించారు.

**రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోందని మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.4.6 లక్షల కోట్ల ఆదాయం వెళితే, రాష్ట్రానికి వచ్చింది రూ.1.36 లక్షల కోట్లు మాత్రమే. బిహార్ నుంచి కేంద్రానికి రూ.93 వేల కోట్లు వెళితే, ఆ రాష్ట్రానికి ఏకంగా రూ.6.25 లక్షల కోట్లు ఇస్తున్నారు. తెలంగాణ పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది' అంటూ ధ్వజమెత్తారు. 'తెలంగాణలో రైల్వేలు, రోడ్లు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్‌రోడ్లకు నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది కదా?' అని పాయల్‌శంకర్ అన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు సహకరిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, మంత్రులు మాత్రం భిన్నంగా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన మేరకు నిధులు రావట్లేదని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశంలో తెలంగాణలోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని.. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని తగ్గించాలని భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు కోరారు. మంత్రి జూపల్లి ప్రవేశపెట్టిన ఈ బిల్లు సోమవారం విస్తృత చర్చ అనంతరం శాసనసభ ఆమోదం పొందింది.

దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం.



సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని .. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# ఆహార కల్తీపై ఉక్కుపాదం

- ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ
- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన
- నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం
- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:,మనసాక్షి:** ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి -8వ పేజీలో



2లో

## బంగారు గని వద్ద దాడి 70మంది మృత్యువాత

## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు



2లో

- అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు
- లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం



2లో

- ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు
- సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు
- నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



2లో

## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- డీఎంకే పాలనలో ప్రజలకు రక్షణ లేదని విమర్శలు
- 404 కోట్ల స్థిరచరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు



2లో

## పొంగులేటిని బర్తరఫ్ చేయండి గవర్నర్‌కు బిఆర్ఎస్ విజ్ఞప్తి

## పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

- ఇదొక క్రూరమైన ఆయుధం
- విమర్శకుల నోళ్లు మూయించే కుట్ర
- హేట్ స్పీచ్ బిల్లుపై కెటిఆర్ విమర్శలు



2లో

# బంగారు గని వద్ద దాడి

## 70మంది మృత్యువాత

న్యూఢిల్లీ: దక్షిణ సూడాన్ మరోసారి మృత్యుఘోషతో విలవిలలాడిపయింది. రాజధాని జుబా శివార్లలోని ఓ బంగారు గని వద్ద తలెత్తిన వివాదంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా.. 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'ఓ బంగారు గనిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో 70 మందికిపైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు' అని పోలీసులు తెలిపారు. దక్షిణ సూడాన్ ప్రతిపక్ష పార్టీ 'సూడన్ పీపుల్స్ లిబరేషన్ మూవ్‌మెంట్ ఇన్ అపోజిషన్' ఈ దాడిని ఖండించింది. ప్రభుత్వ బలగాలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని ఆరోపించింది.

## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

చెన్నై: తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.

ప్రజలకు తాను అబద్ధాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో
పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్గ÷ర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా రూ.198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా.. మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అ÷–దదె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

న్యూఢిల్లీ: బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. లాకర్లలో దాచిన వస్తువులను బ్యాంకు అధికారులు చూడరని, వాటిని రికార్డు చేయరని స్పష్టం చేశారు. కాబట్టి విలువ ఆధారంగా బీమా కవరేజీ అందించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఈ మేరకు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఈ అంశాన్ని (ఃజీన్గీ÷నీఙీ।సబ) లేవనెత్తగా ఆర్థిక మంత్రి దీనిపై స్పందించారు. 'లాకర్లలోని వస్తువులను బ్యాంకు సిబ్బంది తనిఖీ చేయలేరు. అలా చేయడం బ్యాంకు రూల్స్‌కి విరుద్ధం. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయి. లాకర్ వార్షిక అ÷–దదెకు 100 రెట్లు పరిహారం చెల్లిస్తున్నాయి' అని ఆమె గుర్తుచేశారు. లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీలు చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని మంత్రి తెలిపారు.

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

న్యూఢిల్లీ: చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు.

నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి.

# పొంగులేటిని బర్తరఫ్ చేయండి



హైదరాబాద్: ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. లోక్ భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వేల కోట్ల ప్రజా సంపదను మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ ద్వారా కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష బృందం ఆరోపించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఆదివారం కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్
వ్యవహారంపై
అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్ ద్వారా అక్రమ మైనింగ్?కు పాల్పడుతూ ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై వ్యవహారాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

ఈ నేపథ్యంలో గత పదేండ్ల కాలంలో జరిగిన ప్రతి అక్రమ మైనింగ్‌పై పూర్తిస్థాయిలో సీబీ సీ-ఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్టు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి




తిరుపతి: రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్దిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ అౌఔ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యతని అన్నారు.

## పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు' పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్ అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు.

శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు

మూడు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు. అలాగే ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. ఈ పిటిషన్లంటిపై హైకోర్టులో విచారణ జరిగింది. దాదాపు మూడు వారాల పాటు విచారణ జరిగిన అనంతరం సోమవారం ఉదయం ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ వ్యాజ్యాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే వ్యాజ్యాల విచారణార్హతపై కూడా ఇటీవల న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇలాంటి పిటిషన్లకు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఈ వాదనలు
పరిగణలోకి తీసుకున్న ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదంటూ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## నవనీత కృష్ణాలంకారంలో రాములవారు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఏప్రిల్ 1వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేశారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది. ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ అధికారి,డిప్యూటీ ఈవో వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో లడ్డూ ప్యాకింగ్ నిరంతరాయంగా సాగింది. లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు కట్టిచ్చాం

విజయవాడలో టిడ్కో ఇళ్ల పంపిణీలో బోండా ఉమ

విజయవాడ:టిడ్కో ఇళ్లలో ఉన్న 10 శాతం వసతులు కూడా సెంట్‌లో కట్టిన ఇళ్లలో లేవని ఎమ్మెల్యే బొండా ఉమ అన్నారు. సోమవారం విజయవాడ సమీపంలోని జక్కంపూడిలో టిడ్కో ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ఈ ఇళ్ల నిర్మాణం కోసం గత 5 ఏళ్లలో ఎన్నో బాధలు, కష్టాలు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను ఇచ్చామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు రద్దు చేసుకోమని బలవంతం చేశారని.. కానీ చాలా మంది ప్రజలు వారి అబద్ధపు మాటలు నమ్మకుండా నిలబడ్డారని ఎమ్మెల్యే బొండా ఉమ తెలిపారు. పార్టీలకు అతీతంగా టిడ్కో ఇళ్లకు లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 2019 - 24 మధ్య జగన్ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. జగన్ వైరస్ వల్ల అన్ని వ్యవస్థలు కుంగిపోయాయని వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడానికి ఇంత కాలం పట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. సొంత ఇంటిని సాకారం చేస్తున్న ప్రభుత్వానికి కలెక్టర్ లక్ష్మీశా కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్లు, డ్రైనేజ్, నీటి సదుపాయం సహా అన్ని వసతులు కల్పించామని చెప్పారు.

## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

విజయనగరం: ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు.

# లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

అమరావతి:మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ముందు లొంగిపోయారు. దాదాపు 36 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నారాయణ సహా మొత్తం 9 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని డిజిపి అన్నారు. అందరి కృషితో ఇది సాధ్యమైంది. కాల్పులు కూడా జరిగాయి, లొంగుబాట్లు కూడా జరిగాయి. మా పిలుపునకు స్పందించి 9 మంది లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. చెన్నూరు నారాయణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. మిగతా వారికి 24.20 లక్షలు అందిస్తున్నాం' అని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత గణపతి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో లేవని
తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి, భద్రతలు మరింత బలపడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు. 1990లో ఉద్యానంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు అనుకూలంగా పనిచేశాను.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.

**నారాయణపేట టౌన్, మార్చి 30 మనసాక్షి :-**




డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి సమాజాన్ని విముక్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థులతో కలిసి చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నుండి మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెట్రో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఈగల్స్ ఫోర్స్/ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ -- మాదకద్రవ్యాల నివారణ అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ , ఎస్పీ లు విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ప్రొజెక్టర్ ద్వారా షార్ట్ ఫిలిం వీడియోలు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత వహించాలన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారని, వాళ్ళు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. దేశం మనదే.. తేజం మనదే.. ఎగురుతున్న జెండా మనదే అనే దేశ భక్తి గీతం మాదిరిగా .. ఊరు మనదే .. జిల్లా మనదే.. రాష్ట్రం మనదే.. అన్నట్లు మనం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్టేట్ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఏ డి జి పి సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృతంగా దాడులు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నేడు డ్రగ్స్ అనేవి ఒక విధంగా టెర్రరిస్ట్‌లాంటివని, ఇవి దేశ భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారిగా మారాయని తెలిపారు. యువత ఎక్కువగా ఉన్న భారతదేశాన్ని బలహీనపరచేందుకు డ్రగ్స్‌ను ఒక ఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణుబాంబులు అవసరం లేదని, ఆ దేశ యువతను చెడు మార్గంలోకి నెట్టేస్తే చాలు అని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే యువత భవిష్యత్తు పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోతుందని, అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు.

అందువల్ల విద్యార్థులు, యువత ఈ చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండి దేశ అభివృద్ధికి పునాదులు వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్స్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు గమనించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్‌ను పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ సమాజాన్ని కాపాడే యోధులుగా మారాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, అందరూ కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈగల్స్ ఫోర్స్ డి.ఎస్.పి పుష్పన్ కుమార్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డి ఎం హెచ్ ఓ జయచంద్రమోహన్, ఆర్టీవో మెగా గాంధీ, ఎక్సైజ్ సీఐ అనంతయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్, గాయత్రి, కృష్ణ చైతన్య, గురవయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల అరెస్టును తీవ్రంగా ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్

**మనసాక్షి, ఆమనగల్లు**



స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించుకుని ఉద్యమ కారుల ఆకాంక్షను నెరవేర్చుకున్న తరుణంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం పోరాడుతున్న వేళ వారిని ముందస్తు అరెస్టుల పేరిట నిర్బంధించడం ప్రజా వ్యతిరేకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆమనగల్లు బ్లాక్ అధ్యక్ష కార్యదర్శులు దర్వుల శంకర్ నరేష్ లు ఖండించారు.సోమవారం పలుచోట్ల తెలంగాణ ఉద్యమ కారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజా స్వామికమని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నాయని ఇందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు.షాద్నగర్ లో వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమ కారులు ఎండి ఖాజాపాషా (కేపి)నీ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.తెలంగాణ రెండవ విడత ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులు స్వరాష్ట్రం సాధించుకున్నాక ఇప్పుడు ఇండ్ల వద్దకు వచ్చి జర్నలిస్టులను సైతం అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఉద్యమ వార్తలను వారు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజలను చైతన్యపరిచారన్నారు.ఆనాడు జర్నలిస్టులు ర్యాలీలు నిరసన ప్రదర్శనలు నిర్వహించి రాష్ట్ర సాధన కోసం గళమెత్తారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పలువురు జర్నలిస్టులు తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా కూడా త్యాగం చేశారనీ ఇది ఉద్యమానికి పెద్ద ప్రేరణగా నిలిచిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యమ కారుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులకు ప్రత్యేక హోదా కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే ప్రత్యక్ష కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం ఖాయమని హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**మంగపేట, మార్చి 30 మన సాక్షి**



ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసి ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి. మహబూబాబాద్ జిల్లా లో, గూడూరు, వస్తున్నా క్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, దారం రమేష్ ముక్తిరాజు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం వెళ్తున్న సమయంలో, బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఆదివాసి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసుల హక్కులను అణచివేయడం, వారి గొంతును నొక్కివేయడం దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తాయి. ఆదివాసుల హక్కులను కాలరాయడానికి జరుగుతున్న కుట్రలను తక్షణమే ఆపాలి. కార్యక్రమంలో తుడుం దెబ్బ అధికార ప్రతినిధి కోరెం మొగిలి, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, సలహాదారులు చాద హరిబాబు, పున్నెం రాములు, జిల్లా కార్యదర్శి పెద్దల రాంబాబు, జిల్లా నాయకులు తాటి సునీల్, తుడుం దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు పున్నెం ప్రశాంత్, తుడుం దెబ్బ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ తోలేం రామకృష్ణ, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు ఎట్టి సారయ్య, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి కొమరం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దామోదర్ గౌడ్ ఎన్నిక



**నారాయణపేట టౌన్, మార్చి 30 మనసాక్షి :-**

నారాయణపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మళ్లీ దామోదర్ గౌడ్ ఎన్నికయ్యారు. దామోదర్ గౌడ్ రాజేశ్వర్ గౌడ్ పై 6 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు.ఉపాధ్యక్షుడుగా నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి గా చెన్నారెడ్డి, సహాయ కార్యదర్శిగా అమెరొద్దీన్ ఎన్నికయ్యారు. ఇంతకుముందు ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులు మళ్లీ రెండవసారి ఎన్నికయ్యారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంక్ సాదించాలి



**గోదావరిఖని మార్చి 30 మన సాక్షి**

స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంకు సాధించడమే తమ ధ్యేయమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. మునిసిపల్ కార్యాలయం నుండి ఫైవ్ ఇంక్ లైన్ వరకు ప్రదాన రహదారి ని స్వీపింగ్ యంత్రంతో శుభ్ర పరిచే పనులను సోమవారం ఆయన పర్యవేక్షించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ వద్ద ఉన్న స్వీపింగ్ యంత్రం చెడిపోవడంతో ప్రత్యామ్నాయంగా ఎం ఎల్ ఎ సహకారంతో హెచ్ కె ఆర్ సంస్థ నుండి తెప్పించి శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థ వద్ద పారిశుధ్య సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రదాన రహదారులను శుభ్రం చేయడానికి తక్కువ ఖర్చుతో పని చేసే ట్రాక్టర్ మౌంటెడ్ స్వీపింగ్ యంత్రాలు తెప్పించడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రామగుండం నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడశీ పాలక వర్గం తమ భాద్యతగా భావించి పని చేస్తున్నందున ప్రజలు కూడా సహకరించి చెత్త బయట పడవేయకుండా మునిసిపల్ వాహనానికి ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు , , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్, టి పి ఎస్ నవీన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్ర

**ధర్మారం ,మార్చి,30, మన సాక్షి,**

ధర్మారం మండల కేంద్రంలోని విశ్వ హిందు పరిషత్ బజరంగ్ దళ్ విభాగ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయ యాత్ర ధర్మారం రామాలయం వద్ద నుండి ధర్మారం మండల కేంద్రంలోని ప్రతి గల్లీలో హనుమాన్ విగ్రహంతో హనుమాన్ భక్తులుభారీ ర్యాలీ లో పాల్గొన్న విశ్వ హిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రామన్న, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్తన్న, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఇరవేణి రాజ్ కుమార్, జంజిపల్లి దిలీప్, విట్ట రవి, ప్రఖండ అధ్యక్షులు వడ్నాల రాజ్ కుమార్, నాయకులు ధ్యాగటి కుమార్, ధర్మారం మండల బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి లు దేవి రాజలింగు, గోనె సాయికుమార్, మండల ఉపాధ్యక్షులు దేవి కొమరేష్, మండల నాయకులు, సామంతుల కిరణ్, బిజెపి యువమోర్చ మాజీ అధ్యక్షులు, మణికంఠ, రమేష్, సాయి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, నరసయ్య సగంటి, మండల ఆంజనేయ భక్తులు, తదితరులు పాల్గొన్నారు,

# ఉపన్యాస పోటీల్లో విద్యార్థి ప్రతిభ

**గోదావరిఖని మార్చి 30 మన సాక్షి :**



స్థానిక యూనివర్సిటీ కళాశాలకు చెందిన ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థి అలుగువెల్లి ఉభయ రెడ్డి తెలంగాణ రాష్ట్రస్థాయి వికసిత భారత్ యూత్ పార్లమెంట్ 2026 కార్యక్రమంలో ఐదవ స్థానంలో నిలిచారు. ఈనెల 28 29 తేదీలలో హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన ఉపన్యాసక పోటీలో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానాన్ని సాధించాడు. యూనియన్ బడ్జెట్ 2026 స్ట్రెంతనింగ్ ద ఇండియా యూత్ పాత్ టువార్డ్స్ వికసితభారత్ 2047 అనే అంశంపై జరిగిన వకృత్వ పోటీలో తెలంగాణలోని దాదాపు 150 మంది పాల్గొనగా ఉభయ రెడ్డి ఐదవ స్థానంలో నిలిచాడు. తెలంగాణ వాణిజ్య పరిశ్రమల ప్రత్యేక చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమెంటో స్వీకరించాడు. రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానాన్ని పొందిన ఉభయ రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, డాక్టర్ సుధ,అనిల్ కుమార్, రవీందర్, రమ్య శ్రీ, శ్యాం ప్రసాద్, జ్యోతి లు అభినందించారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మించాలి

**నారాయణపేట టౌన్, మార్చి 30 మనసాక్షి :**



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వ్యతిరేకంగా జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఈగల్ ఫోర్స్ టీమ్, రూరల్ ఇంచార్జ్ ఎస్ఐ గాయత్రి, స్టేట్ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పుష్పన్ కుమార్, ఎస్సై గాయత్రి లు మాట్లాడుతూ డ్రగ్స్ అనే వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలిచి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత రాములు, ఉప సర్పంచ్ లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు భాను ప్రకాష్, నరసింహ, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు వీర హనుమాన్ విజయ యాత్ర

**ఆర్మూర్,మార్చి,30: మన సాక్షి**

ఆర్మూర్ పట్టణంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు వీర హనుమాన్ విజయ యాత్ర ప్రారంభమవుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, నిర్వాహణ కార్యదర్శి అల్జాపూర్ అక్షయ్ చెప్పారు. ఈ విజయ యాత్ర మామిడిపల్లి నుంచి ప్రారంభమై మామిడిపల్లి చౌరస్తా, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా శివాజీ చౌక్ వరకు సాగుతుందన్నారు. ఈ యాత్రలో వీర హనుమాన్ విగ్రహంతో పాటు శివుడు, అయోధ్యలోని బాల శ్రీరాముడి భారీ విగ్రహాలతో శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్రలో ఆర్మూర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తాము ఇప్పటికే అందరిని కలిసి ఆహ్వానాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి హిందూ బంధువు సమయాన్ని కేటాయించి యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

**కాషాయమయంగా మారిన పట్టణం..**

ఆర్మూర్ పట్టణంలో వీర హనుమాన్ విజయాత్ర సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లపై ఉన్న విధి స్తంభాలకు కాషాయ వస్త్రాలతో అలంకరించారు. ప్రధాన కూడళ్ల వద్ద కాషాయ తోరణాలు, జెండాలను ఏర్పాటు చేశారు. యాత్ర సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ యాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో తల్లి వచ్చి శివాజీ చౌక్ వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు.

# ఆర్టిజన్ కార్మికుల ధర్నా



**అందోలు,మార్చి 30, మనసాక్షి :**

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోస్ంర టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జోగిపేట డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ధర్నాలో భాగంగా 'వంటా వార్పు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జోగిపేట డివిజన్ విద్యుత్ కార్మికులు 327 యూనియన్ నాయకులు లక్ష్మయ్య, మొగులయ్య, బాలరాజ్, కృష్ణ దేవరాయలు కార్మికులకు మద్దతుగా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు రంజిత్, జోగినాథ్, రాజేందర్, సాయిలు, పవన్, నాగరాజు, మల్లేశం, సుదాకర్, హరికృష్ణ, సంతోష్, వసీం ముఖ్తార్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల ధర్నా

**నారాయణపేట టౌన్, మార్చి 30 మనసాక్షి :**



ఆటిజన్ కార్మికుల సమస్యలు డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు టి.వి.ఏ.ఈ..జే.ఏ.సి. పిలుపు మేరకు రెండవ సారి ఆర్టిజన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తమ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క కార్మికుడు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు ధర్నాను విరమించేది లేదని కార్మికుల ఆవేదన వెలిబుచ్చారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులుగా నామకరణం చేసి ఒకే సంస్థలో రెండు జీవోలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ ఆర్టిజన్ కార్మికులకు గత తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పదోన్నతులు లేక, చాలీచాలని జీతంతో జీవితాన్ని పెట్టు కొస్తున్నామని ఈ ధర్నాలో కార్మిక సంఘం నాయకులు నర్సింలు, వినోద్, లక్ష్మీకాంత్, మహమ్మద్ పాషా, జే.వెంకటేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖను నమ్ముకొని 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న, ప్రభుత్వం తమను చిన్నచూపు చూస్తుందని ఆర్టిజన్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చక్కెర ఫ్యాక్టరీలో ఉన్న ఒక జీవోను తీసుకువచ్చి ఈనాడు ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఆర్టిజన్ లను ఈ కొత్త పదాన్ని తీసుకువచ్చి తమకు అంటగట్టి తమ జీవితాలను కొల్లగొట్టిందని కార్మికులు తమ బాధను వెళ్ళగక్కారు. గత తొమ్మిదేళ్లుగా వివిధ కార్మిక సంఘాలు ఎన్ని దఫాలుగా నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని ఆరోపించారు. ఇప్పుడు 9 సంఘాలు ఏకత్రాటిపైకి వచ్చి టీవీ ఏఈ. జే.ఏ.సీ.గా ఏర్పడినందున ఆర్టిజన్ కార్మికుల జీవితాల్లో కొత్త కాంతులు విరజిమ్ముతున్నాయి. అన్ని సంఘాలు ట్రేడ్ యూనియన్లు సైతం ఒక తాటిపైకి వచ్చినందున తమ సమస్యలకు ప్రభుత్వం దిగివస్తుందన్న నమ్మకంతో ఈ ధర్నాలో కార్మికులు పాల్గొనడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గం లోనే ఆర్టిజన్ కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రతిపక్ష పాత్రలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం తమను ప్రభుత్వంలో విలీనం చేసుకొని ఏ.పి.ఎస్ఈ.బి. రూల్స్ వర్తింపచేయాలని ఈ కార్మికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అలాగే విద్యార్హతను బట్టి పదోన్నతులు సైతం కల్పించాలని వారి ప్రధాన డిమాండ్. ఒకవేళ ప్రభుత్వం దిగురాకుంటే ఎప్రిల్ రెండున ప్రతి జిల్లాలో సర్కిల్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వచ్చేనెల 8న సైతం సమ్మెకు వెళ్లెందుకు వెనకాడ బొమ్మని అన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చర్చలు జరపాలని ఈ ధర్నా ద్వారా ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నలుమూలల నుండి ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజు, రమేష్, సురేష్, నరసింహ, తాజుద్దీన్, మైనుద్దీన్, నరేష్, 70 మంది కార్మికులు పాల్గొన్నారు.

**జిల్లా 327 యూనియన్ నాయకులు మద్దతు :**
నారాయణపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ కార్మికుల నిర్వహించిన ధర్నాకు జిల్లా 327 నాయకులు మహమూద్, కే.ఎల్.శ్రీనివాస్, నర్సిములు , మహమ్మద్ పాషా లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మహిమూద్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం వారు పోరాడుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రభుత్వం నుండి రావలసిన ఏపీ ఎస్ఈబి రూల్స్ కార్మికులకు వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వారి విద్యా అర్హతను పదోన్నతులు సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులు శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. కావున వారు రిటర్మెంట్ అయిన తర్వాత ఎలాంటి బేన్ ఫిట్ లేకుండానే చాలామంది కార్మికులు పదవి విరమణ అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా విద్యుత్ శాఖలో విధులు నిర్వహించిన సగటు కార్మికునికి ప్రభుత్వము నుండి రావాల్సిన గ్రాడ్యుటీ అమౌంట్ను కచ్చితంగా ప్రతి ఒక్క కార్మికునికి వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి సైతం కసరత్తు చేయాలని ఆయన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభం

**గోదావరిఖని మార్చి 30 మన సాక్షి**



నగర సుందరీకరణే లక్ష్యంగా మురుగు నీటి కాలువలను శుభ్రం చేయించే పనిలో రామగుండం నగర నగర మేయర్ మహంకాళి స్వామి నిమగ్నమయ్యారం. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ప్రధాన రహదారి వెంబడి పారుతున్న పెద్ద మురుగు నీటి కాలువలో జె సి బి యంత్రం సహాయంతో పూడిక తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్ర స్థాయిలో దగ్గరుండి సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ కాలువ శుభ్రం చేయించారు. తొలగించిన పూడికను కూడా ఎప్పటికప్పుడు ట్రాక్టర్ ద్వారా తరలించే ఏర్పాట్లు చేయించారు. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన పూడికను తొలగించడంలో కాలువ సాఫీగా ప్రవహిస్తున్నది.

## తెలంగాణ ఉద్యమకారులు ముందస్తు అరెస్ట్

**వెల్దండ మార్చి 30 మన సాక్షి:**



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఫోరం కమిటీ సభ్యులు 'చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమానికి హాజరవుతుండగా ఇందులో భాగంగా ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ జంగిలి నిరంజన్, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు కానుగుల జోగయ్య, వెల్దండ మండల కమిటీ సభ్యులు జంగిలి ప్రసాద్, జంగిలి ప్రవీణ్ లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్ తరలించారు.

## వెల్దండలో పిడుగుపాటుకు ఆవులు మృతి

**వెల్దండ మార్చి 30 మన సాక్షి:**



వెల్దండ మండలంలో పిడుగుపాటుకు గురై రెండు ఆవులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని అజిలాపూర్, మనం గానుగట్టు తండా గ్రామపంచాయతీ లోని ఇసుక బోర్డు తండాలో రెండు ఆవులు మృతి చెందాయి. అజిలాపూర్ గ్రామానికి చెందిన కేశమోని శ్రీశైలం, ఇసుకబోడు తండాకు చెందిన కేతావత్ పుణ్య నాయక్ ల పాడి ఆవులు సోమవారం మృతి చెందాయి. నువ్వు ఈ విషయాన్ని తెలుసుకున్న గానుగట్టు తండా ఉప సర్పంచ్ లోక్య నాయక్ రైతు పుణ్యానాయక్ కు రూ. 5 వేలు , బక్క నాయక్ రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు జరిగిన నష్టానికి ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

## శివంపేట తై బజార్ వేలం



**శివంపేట మార్చి 30 మన సాక్షి**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూరగాయల లో గట్టి పోటీ నెలకొంది. చివరకు శివంపేటకు చెందిన వంజరి శ్యామ్ 4,15,000 గాను అత్యధిక బీడ్ తో నిర్వహణ హక్కులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేశం గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి. గ్రామస్తులు పెద్దలు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

## పౌర హక్కుల దినోత్సవం



**నడిగూడెం మర్చి 30,మన సాక్షి :**

మండలం లోని రామాపురం గ్రామం లోని ఎస్సి కాలనీ లో గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం లో ఎస్ఐ అజయ్ కుమార్..మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కును స్వేచ్ఛ గా వినియోగించు కోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.చట్టాన్ని, హక్కులను దుర్వినియోగం చేయొద్దు అని కోరారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలోనే మెరుగైన పాలన

### వెల్దండ గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.

**వెల్దండ మార్చి 30 మన సాక్షి:**



ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మండల కేంద్రంలోని మోత్కు పార్వతమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ రమేష్, నాయకులు కొయ్యల పుల్లయ్య, తుంగ శ్రీను ,క్యాసరపు మల్లేష్, ఉడుత వెంకయ్య,జంగిలి ఆనంద్ , ఉడుత పరమేష్, డేవిడ్, మట్ట మల్లేష్ ,రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 45 ఫిర్యాదులు

**నారాయణపేట టౌన్, మార్చి 30 మనసాక్షి :-**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

### జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి

**కొడంగల్ మార్చ్ 30 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం ,కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బో డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని నంద్యా నాయక్ తండాలో చంద్రకళ నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ , వీరన్న రాజు నాయక్, పాండు నాయక్ శామప్ప పాత్రికేయులు మల్కాయ గౌడ్, శివశంకర్, హనుమంతు, రమేష్ నాయక్ ,తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిభిరాలతో మేలు

**శివంపేట మార్చి 30 మన సాక్షి**



ప్రభుత్వ ఆసుపత్రిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను రోగులు ఆ గ్రామ ప్రాంతాలకు చెందిన పేద ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని శివంపేట గ్రామ సర్పంచ్ రాజుపేట వెంకటేష్ అన్నారు మండల కేంద్రమైన శివంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి సౌమ్య ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా ఉచిత ఇంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు జర్నల్ ఫిజియేషన్ 73 మందికి. చిన్నపిల్లల కు వైద్యం 33 మందికి గైన బాలాజీస్టు వైద్యం 65 మందికి. ఎముకల వైద్యం నిపుణులు 22 మందికి మొత్తం 285 మందికి సాధన రోగులకు పరీక్షలు నిర్వహించి ఆయా ప్రభుత్వాసుపత్రిలకు రిఫర్ చేయడం జరిగిందని శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి సౌమ్య అన్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులకు 78 మందికి ఆసుపత్రులకు సిఫారసు చేయడం జరిగిందని డాక్టర్ సాయి స్వామీ చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వర్ష. డాక్టర్ రవళి. డాక్టర్ వైష్ణవి డాక్టర్ కాంతి కిరణ్. డాక్టర్ వంశీకృష్ణ. పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణి ఫిర్యాదులు 225

**కరీంనగర్ మార్చి 30, మనసాక్షి :**



ప్రజావాణి అర్జీలపై విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తారని, ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 225 ఫిర్యాదులు వినతులు వచ్చాయి. సంబంధిత అధికారులు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల వద్దకే స్వయంగా జిల్లా కలెక్టర్ వెళ్లి వినతి పత్రాలను స్వీకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను ఆలకించి తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ గృహ నిర్మాణశాఖ పిడి శ్రీనివాసు పలు అధికారులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న సీఐ, ఎస్ఐ

**హాలియా మార్చి 30 మనసాక్షి**




నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా రోడ్ సేఫ్టీ సమావేశంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన అరైవ్ అలీవ్ -- రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం 2026 లో చేసిన సేవలకు గాను హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. సతీష్ రెడ్డి మరియు హాలియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. సాయి ప్రశాంత్ లు జిల్లా ఎస్పీ, కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ మరియు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వారిని అభినందించారు.

# ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట మార్చి 30 మనసాక్షి**




జిల్లా కేంద్రంలో సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం స్థానిక రవి మహాల్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం 2025–26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026–27 ముసాయిదా బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం మున్సిపల్ పాలక మండలి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన పాలక మండలి తొలి సమావేశంలోనే రూ.107.30 లక్షలతో తో బడ్జెట్ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించి పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మున్సిపాలిటీకి రావలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లులు, ఇతర బకాయిల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచి సమయానికి చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. అక్రమ భవన నిర్మాణాలను అరికట్టి, మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడంపై దృష్టి సారించాలని, గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీ సాధించిన గుర్తింపును తిరిగి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్షాధి, వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, కమీషనర్ సి. ఎచ్. హన్మంతరెడ్డి, మున్సిపల్ పాలక మండలి సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## ఏప్రిల్1న నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మందమర్రి 30 .మార్చిమనసాక్షి**

నాలుగు కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఏప్రిల్ 1న నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని కోరుతూ.నాలుగు కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగిద్దాం అని ఎస్సి.సి.డబ్ల్యుబెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి జాఫర్. ఐ. ఎఫ్. టి. యు. అధ్యక్షులు టి. శ్రీనివాస్ లు ఒక ప్రకటనలోతెలిపారు అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం అనుభవిస్తున్న. 29 చట్టాలను మార్చి మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లుగావిభజన చేసి బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కార్మికుల రక్తమాంసాలను కట్టబెట్టాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఏప్రిల్ 1 నుండి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వవైఖరికి నిరసనగా ఎప్రిల్1న మొత్తం కార్మికవర్గాలకు పిలుపునిచ్చారు. ఈ నాలుగు కోడ్లను రద్దు చేయాలని గత మూడు సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేసిన దున్నపోతుపై వర్షం పడ్డ రీతిగా కార్మిక వర్గం నిరసనను పట్టించుకోకుండా ఈ కోడ్లు అమలు చేయాలని ప్రయత్నిస్తున్నాకేంద్రానికి.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోడ్లను అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర కార్మిక శాఖకు పంపాలని అన్నారు.అదేవిధంగా ఈ కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఐ.ఎఫ్టి.యు. అన్ని కార్మిక వర్గాలకు పిలుపునిచింది.

## పౌర హక్కుల పై సలహాలు, సూచనలు



**పెనపహాడ్, మార్చి 30 మనసాక్షి:**

మండల పరిధిలో దోస పహాడ్ గ్రామంలో పౌర హక్కుల పై సలహాలు సూచనలు చేసిన ఎస్ఐ కష్టాల గోపికృష్ణ, దోసపాడు గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో భాగంగా ప్రతి నెల చివరి రోజు జరిగే ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించిన పెన్ పహాడ్ ఎస్ ఐ కష్టాల గోపికృష్ణ పౌర హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని వాటిని వినియోగించుకోవాలని, సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు సూచించారు. చట్టాన్ని, హక్కులను దుర్వినియోగం చేయొద్దు అని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లంపట్ల సైదమ్మ లింగయ్య, ఉపసర్పంచ్ వరి కళ్ళు రాము, రెవిన్యూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు మహిళలు అంగనవాడి టీచర్లు, వి బి కే లు, అధికారులు గ్రామస్థులు చురుకుగా పాల్గొని పౌర హక్కులపై అవగాహన సలహాలు సూచనలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేదంపై వినతి

**పెన్ పహాడ్ మార్చ్ 30 మన సాక్షి:**



గ్రామంలో మద్యపాన నిషేధం బెల్ట్ షాపుల నిషేధం ఎటువంటి మద్యపానాలు అమ్మకుండా గ్రామ పంచాయితీ ల, గ్రామ ప్రజలు చేసిన తీర్మానాన్ని, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు అందజేసిన చెట్ల ముకుందాపురం సర్పంచ్ పొనుగోటి నరేందర్ , నాడు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చెట్ల ముకుందాపురం గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేయాలి అని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం పొనుగోటి నరేందర్ గ్రామ పాలకమండలి గ్రామ ప్రజల గ్రామసభలో చేసిన తీర్మానాన్ని సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు అందజేసినారు.

## వనపర్తి పోస్టల్ డివిజన్ ఎస్పీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**వెల్దండ మార్చి 30 మన సాక్షి:**



వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామం లోని పోస్టాఫీసును గ్రామస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా తరలించిన వనపర్తి డివిజన్ పోస్టల్ ఎస్పీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో చెదురుపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు తక్కువగా ఉన్నాయని, పోస్ట్ ఖాతాలను పెంచుకునే పనిలో నిమగ్నమై ఉన్న గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా చారకొండ మండలంలోని కమలాపూర్ తండాకు తరలించడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 4వేల జనాభా ఉన్న గ్రామానికి చెందిన పోస్ట్ ఆఫీస్ ను వెయ్యి జనాభా ఉన్న కమలాపూర్ కు తరలించడం ఎంతవరకు సమంజసం అని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్ట్ ఆఫీస్ ను తిరిగి చెదురుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దస్సింగ్ నాయక్, నాయకులు పోలే అశోక్, కమ్మ గోని తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణకు హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవాలి

**శాలిగౌరారం మార్చి 30 మనసాక్షి.**



మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎం పి డి ఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి అన్నారు. సోమవారం శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వ్యాక్సిన్ కేంద్రాన్ని ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ వ్యాక్సిన్కు వేల రూపాయలు ఖర్చవుతుండగా, ప్రభుత్వ ఆసుపత్రులలో దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శాలిగౌరారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప, డాక్టర్ శ్వేత మాట్లాడుతూ 14 నుంచి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్పివి వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు. అర్హులైన బాలికలు తమ ఆధార్ కార్డు ఫోటోకాపీని సమర్పించి, అన్ని పనిదినాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు టీ రాములమ్మ , దయమణి ,మరియా, ఏ ఎన్ ఎం ,ఎం ఎల్ పి హెచ్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల రాస్తారోకో

**సూర్యాపేట మార్చి 30 మనసాక్షి**



రాష్ట్రంలో వేలాదిమంది పనిచేస్తున్న ఆశ వర్కర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం కనీస కాంట్రాక్ట్ వర్కర్ గా గుర్తించాలని కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ ఎన్ కవిత, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెలకు 18 వేల రూపాయలు కనీస వేతనం మంజూరు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం వెంటనే కల్పించాలన్నారు. ప్రతి ఆశాకు 10 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం మరియు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మెడికల్ డిపార్ట్మెంట్లో నూతనంగా విడుదల చేసిన నోటిఫికేషన్లు ఆశల ఆరాధన బట్టి ఏఎన్ఎం. జిఎన్ఎమ్ ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టులలో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏదైనా ప్రమాదవశాత్తు డ్యూటీలో చనిపోయిన ఆశకు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సర్వేలు పోలియో ఎన్నికల విధులు మరియు పరీక్ష పనికి సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అక్రమంగా తొలగించిన ఆశలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు రాధా భాగ్యలక్ష్మి, విజయ్ కుమారి, సైదమ్మ, ఉమా, హుస్సేనీ, సోమక్క, జ్యోతి,కలెక్ట సుధా, సరస్వతి, అరుణ, సీత జయమ్మ,సక్కుబాయి, బైనాబాయి సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గౌరవ సలహాదారులు శ్యామల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

**పెన్‌పహాడ్ మార్చి 30 మనసాక్షి:**



మండలంలోని ధూపాడ్ గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన సదస్సు జరిగింది "భూమి సుపోషణ్ మరియు సంరక్షణ్" అనే దేశవ్యాప్త జనాభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు కే.వి.కే -- గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగేల కిరణ్ తెలిపారు, కార్యక్రమం ప్రధానంగా నేల సారాన్ని పెంచడం, సేంద్రియ సాగును ప్రోత్సహించడం మరియు భూమిని సజీవంగా ఉంచడం లక్ష్యంగా కొనసాగుతుంది. మార్చి 19 నుండి ఏప్రిల్ 19, 2026 వరకు జిల్లాలోని వివిధ గ్రామాల్లో నేల ఆరోగ్యం మరియు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
భూమి సుపోషణ్ కార్యక్రమం రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ధూపహాడ్ సర్పంచ్ కమలమ్మ సైదులు, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తి కేశవులు, మల్లెపల్లి రామయ్య, దొంగరి అరవిందు, ముదిగొండ వీరయ్య, జడ వీరయ్య, దొంగరి నాగయ్య, బిట్టు లచ్చయ్య, పబ్బతి కోటేశ్వరరావు, కొప్పోలు రంగమ్మ, బిట్టు వీరయ్య, నిమ్మల రాజు, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు శిక్షణ

**గరిగేపల్లి మార్చి30, మనసాక్షి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యం లోని హుజూర్ నగర్ లోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం తరపున నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్ పొనుగోడు రైతు వేదిక లో పంట వైవిధ్యేకరణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పొనుగోడు, గడ్డిపల్లి, గరిడేపల్లి, కీతవారిగూడెం నుండి సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు. పంట వైవిధ్యేకరణకు ప్రభుత్వం కల్పించాల్సిన వసతులను, వరి కాకుండా ఇతర పంటల సాగుకోసం కావసిన అధునాతన పద్ధతుల అవగాహన కార్యక్రమాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కటకం వేణు , వ్యవసాయ అధికారి ప్రియతం కుమార్, ఏ ఈ ఓ , మనోజ్, పిఎసిఎస్ సీఈవో ఉపేందర్, రైతులు అలుగుబెల్లి దేవిరెడ్డి, ఏడిపాల పాపిరెడ్డి, సజ్జల నాగిరెడ్డి, సుందరి బసవయ్య,జోగు శంబిరెడ్డి, లింగారెడ్డి, సాముల వెంకట్ రెడ్డి, శ్రీను, సురేష్, ఉపేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో వ్యవసాయ వృత్తిపర శిక్షణ

**గరిడేపల్లి మార్చి 30 మనసాక్షి**



గడ్డిపల్లిమోడల్ స్కూల్ లో వ్యవసాయ వృత్తిపర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించరు . ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్నకుమారీ మాట్లాడుతూ,2024- 25,2025- 26 విద్యార్థులకు వ్యవసాయ వృత్తిపర శిక్షణ పత్రాలు పంపిణీ చేశారు 2024- 2025 విద్యార్థులకు 1000రూపాయల ఉపకార వేతనం కూడా అందించారు. వ్యవసాయ విద్య వృత్తిపరంగా ఉపాధితో పాటు, సంతృప్తి ఇస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శిక్షణ ఉపాధ్యాయులు టి.శ్రీను మాట్లాడుతూ వ్యవసాయం సమాజానికి సాయం చేస్తూ, ఆరోగ్యాన్ని, ఉపాధి ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. నాగరాజు, డాక్టర్ కందుల శివకృష్ణ,చిన్న బాలయ్య, విష్ణువర్ధన్,శాంతిప్రియ, దామ్లా, మల్లికార్జున్ రెడ్డి,రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి వినియోగంలో అవగాహన ఉండాలి

**తుంగతుర్తి మన సాక్షి మార్చి 30.**



తుంగతుర్తి మండల పరిధిలోని బస్ స్టాప్ కూడలి వద్ద మండలంలోని పలు గ్రామాల ప్రజలకుప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఏర్పాటు చేసినది దీనిలో భాగంగా ఈరోజు తుంగతుర్తి పోలీసుల అధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ప్రజలకు, వాహనదారులకు అవగాహన కార్యక్రమశీ ఏర్పాటు చేసి హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలకు, వాహనదారులకు హెల్మెట్ వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షిత ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు. వాహనదారులు వాహనాలు నిదానంగా నడపాలని కోరారు. ఎస్ఐ క్రాంతి, స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది ఉన్నారు

## ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి.

**చింతపల్లి. మార్చ్30 మనసాక్షి..**



ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చింతపల్లి సర్పంచ్ కాసారం శ్వేత శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ సర్పంచ్ కాసారం శ్వేతా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించడానికి హెచ్ పి వి టీకాను 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపిల్లకు తల్లిదండ్రులు వారి పిల్లలకు వేయించాలని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఈరోజు నుండి మూడు నెలల వరకు అన్ని పని దినాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఈ వ్యాక్సిన్ ఉంటుందన్నారు. మూడు నెలల తర్వాత ప్రతి బుధ, శనివారాలలో గ్రామస్థాయిలో ఏఎన్ఎంల ద్వారా హెచ్ పి వి టీకా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వం అందజేసే ఈ వ్యాక్సిన్ 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ఆడపిల్ల తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, డాక్టర్ శ్రీదేవి, చింతపల్లి జెడ్పిహెచ్ఎస్ జిహెచ్ఎం ఆర్ లక్ష్మి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపల్ బడ్జెట్ రూ 107.30 కోట్లు

**సూర్యాపేట మార్చి 30 మనసాక్షి**



సూర్యాపేట మున్సిపాలిటీ నూతన పాలక మండలి ఎన్నిక అయ్యిన తదుపరి మొదటి సమావేశం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ మరియు 2026-27 సంవత్సరం ముసాయిదా బడ్జెట్ సమావేశాన్ని పట్టణంలోని రవి మహాల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.

ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశ పెట్టినరూ 107.32 లక్షల బడ్జెట్ ను ఆమోదం తెలిపారు, ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి మాట్లాడుతూ పురపాలక సంఘము సూర్యాపేట నకు 2026-27 సంవత్సరానికి ఇంటి పన్నులద్వారా రూ 1775 లక్షలు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ 600 లక్షలు ఆదాయము నాన్ -ట్యాక్స్ ల ద్వారా అద్దెల ద్వారా రూ 204.50 లక్షలు, పరిశుద్ధ్య విభాగం ద్వారా రూ 111.50 లక్షలు పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ 1568.50 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ 330.50 లక్షలు, డిపాజిట్ లు, రుణాల రూపంలో రూ 110 కోట్లు, నాన్ ప్లాంట్ నిధులు రూ 620 లక్షలు, ప్లాన్ నిధులు రూ 5170 లక్షలు, ఇతర నిధులు రూ 240 లక్షలు. మొత్తం కలిపి రూ 10730 లక్షల అంచనా బడ్జెట్ ను రూపొందించుట జరిగింది అన్నారు,అదే విధంగా వొచ్చిన ఆదాయం లో సిబ్బంది వేతనాలకు రూ 1420 లక్షలు, పరిశుద్ధ్య నిర్వహణకు రూ 522 లక్షలు, విద్యుత్ ఛార్జిలకు రూ 344 లక్షలు, రుణాలు చెల్లింపులకురూ 406 లక్షలు, గ్రీన్ బడ్జెట్ కు రూ 459 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ కు రూ 445 లక్షలు, సాధారణ పరిపాలన కు రూ 219.20 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చుకు రూ 7.50 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ వేయం కు రూ 255.77 లక్షలు ప్రజా సౌకర్యల ఖర్చు కు రూ 65.73 లక్షలు,అభివృద్ధి పనులకు రూ 445.80 లక్షలు, డిపాజిట్లు, రుణాలు చెల్లింపుకు రూ 110 లక్షలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబోవు నాన్ ప్లాన్ గ్రాంట్ క్రింద అభివృద్ధి పనులకు రూ 620 లక్షలు, ప్లాన్ గ్రాంట్ క్రింద పనులకు రూ 2460 లక్షలు, ఇతర నిధుల క్రింద అభివృద్ధి పనులకు రూ 2950 లక్షలు మొత్తం రూ 10730 లక్షలు కేటాయించుట జరిగింది అన్నారు, మున్సిపాలిటీ కి వొచ్చే ప్రధాన ఆదాయం మొత్తం కూడ సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లుల చెల్లింపులు, పరిశుద్ధ్య,నీటి సరఫరా, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కు ఖర్చు అవుచున్నాయి అని అన్నారు,

పట్టణభివృద్ధికి ఆదాయ సమకూర్చొకొని అభివృద్ధి చేసుకొనుటకు ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, మున్సిపాల్ పాలక మండలి సభ్యులు సహకరించాలి అన్నారు, అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు, ఇట్టి సమావేశంలో కౌన్సిలర్ లు తమ వార్డు సమస్యలను ఛైర్పర్సన్ మరియు కమీషనర్ ద్రుష్టి కి తీసుకొని వొచ్చారు, ఈ కార్యక్రమంమలు మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తుగా అరెస్టు



**తుంగతుర్తి మన సాక్షి మార్చి 30.**

తుంగతుర్తి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడంపై తెలంగాణ ఉద్యమకారుడు జానీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా మాకు గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు ఈ డిమాండ్ ను నెరవేర్చాలని ఆయన తెలంగాణ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. అక్రమ అరెస్టులను మానుకొని మాకు ఇవ్వవలసిన 250 గజాల భూమి ఇంటి స్థలం ఇందిరమ్మ ఇల్లు 25 వేల రూపాయల నెల ఫంక్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల నాగమల్లు గుణిగంటి సతీష్ గోపగాని వెంకన్న పోడేటి లతీఫ్ లను ముందస్తు అరెస్టు చేశారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం డ్రైవర్ల విధి

**సూర్యాపేట మార్చి 30 మనసాక్షి**



క్రమశిక్షణ తో నిదానం గా వాహనాలు నడిపి ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చుడం ఆర్టీసీ డ్రైవర్ల విధి అని సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం సూర్యాపేట ఆర్టీసీ డిపో లో బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి ప్రసన్నకుమార్ హాజరై వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్ల పై ఉన్నదని డిఎస్పి తెలిపారు. నిబంధన ప్రకారం వాహనాలను నడపాలని అతివేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని సూచించారు.ఆర్టీసీ సిబ్బందితో వాహనాలను జాగ్రత్తగా నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారించడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వాహనాలు నిదానంగా నడపాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని కోరారు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్క వ్యక్తి మరణించకూడదని ఇందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఆర్టీసి అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు



**శంకర్‌పల్లి: మార్చి 30: (మన సాక్షి):**

లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్ అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బీడీఎల్ క్రాస్ రోడ్ వద్ద పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓవర్ లోడ్ తో వాహనాలు రోడ్డుపై వెళ్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సురేష్ ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

**చింతపల్లి. మార్చి 29 మనసాక్షి.**





రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద లింగం మాదిగ అకాల మరణం పొందడం చాలా బాధాకరమని ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం రాత్రి మాల్ కు చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నా తమ్ముడు మందలింగం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలకంగా అలుపెరగని పోరాటం చేసి నాకు అండగా నిలిచి స్వర్గస్తులయ్యారని వారి బాధను వ్యక్తపరిచారు.మంద లింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోయిన వ్యక్తి తిరిగి రాదని ఉన్నవాళ్లు మనోధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి అండగా ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షుడు మూలీ మహేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి మాస్కు యాదగిరి మాదిగ,నల్లవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కంబాలపల్లి మహేష్ చిన్నోళ యాదయ్య, మాల్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్రు శంకర్, చెక్క రాజు, తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**కంగ్టి, మార్చి 30, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిసి రోడ్డు నిర్మాణానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కృషితో ఎన్ఆర్ఈజీఎస్ లో రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారు.నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేకతలు తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో జరిగేలా చూడాలని గుత్తేదారుడికి సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సమీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ హమీద్, నాయకులు కృష్ణారెడ్డి,బాబు సాబ్, శ్యామ్ రావు పాటిల్, చాకలి అంబయ్య,రుస్తుం సమీర్, జైపాల్ ,గ్రామ పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గవర్నర్ ని కలిసిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్

**నల్లగొండ, మార్చ్ 30, మన సాక్షి.**



తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శివ్ ప్రతాప్ శుక్లాని లోక్ భవన్ లో సోమవారం ఉదయం నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకే తో సత్కరించారు.ఈ సందర్భంగా గవర్నర్ కి గత కొన్ని సంవత్సరాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు కోవిడ్ లో చేసిన సేవలు యూత్ వాలంటీర్స్ సేవలను బ్లడ్ క్యాంప్స్ మహాప్రస్థానం వెహికల్ పేదలకు తక్కువ ధరలోనే జనరిక్ మందులు తదితర సేవల గురించి గవర్నర్ కి వివరిస్తూ జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదివాసులు (ట్రైబల్ ఏరియా) ఉన్నటువంటి దేవరకొండ డివిజన్ ని పర్యటించవలసిందిగా ఆహ్వానించడంజరిగింది. గవర్నర్ స్పందిస్తూ తప్పకుండా దేవరకొండ ప్రాంతాన్ని పర్యటిస్తానని జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని త్వరలోనే జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సందర్శిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న యూత్ వాలంటీర్స్ సేవలను ఉపయోగించుకోవాలని పలు సూచనలు సలహాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**గరిడేపల్లి మర్చి 30 మనసాక్షి**



గరిడేపల్లి మండల కేంద్రంలో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం చేశారు పేదోడి సొంత ఇంటి కలను నిజం చేస్తూ, మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ను ప్రారంభించారు, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వమిచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు తిప్పరం అంజన్ రెడ్డి మాట్లాడారు లబ్ధిదారులు ప్రధాని గంగమ్మ,, తోకల రాజేశ్వరి చాగంటి వెంకట నరసమ్మ,చామకూరి రమణ,కుంభం సారమ్మ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మండల మాజీ, జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల మాజీ (ఎంపీపీ) ఫైడిమర్రి రంగనాథ్, మండల మాజీ పి ఏ సి స్ చైర్మన్ బండ నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ మరియు వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజావాణి పిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట మార్చి 30 మనసాక్షి**



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు..సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 33 దరఖాస్తులు, డి ఆర్ డి ఏ 6, డి పి ఓ 5, డి డబ్ల్యూ ఓ 5, మిగిలిన 29 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జిల్లా పరిషత్ శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని కొనసాగించాలి

**సూర్యాపేట మార్చి 30 మనసాక్షి**



భారతదేశం స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుసుమ సిద్ధారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాన్ని ప్రాణాన్ని పణంగా పెట్టారని గుర్తు చేశారు. విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని వాటిని సాధించేలా కష్టపడి చదవాలన్నారు. నేడు సమాజంలో డ్రగ్స్ మద్యం గంజాయి విపరీతంగా వ్యాపించిందని విద్యార్థులు యువత వాటికి బానిసగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర సమరయోధుల వర్ధంతి జయంతి సందర్భంగా విద్యార్థులకు మేధాశక్తిని పెంచేలా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నవోదయ పాఠశాల కరస్పాండెంట్ లింగారెడ్డి, ఉపాధ్యాయులు బిక్షం నాగరాజు వెంకన్న నాగేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజి యూనివర్సిటీలో విద్యార్థుల ధర్నా



**నల్లగొండ మార్చి 30 మన సాక్షి.**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల సోమవారం రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి యూనివర్సిటీ ప్రెసిడెంట్ హనుమాన్ మాట్లాడుతూకాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా యూనివర్సిటీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయనీ,ముఖ్యంగా రోడ్ల మలుపుల వద్ద కంకర,రాళ్లు,డస్ట్ పేరుకుపోవడంతో వాహనాలు జారి పడుతున్నాయని అన్నారు. దుమ్ము అధికంగా లేవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నాలుగు రోజుల క్రితం ఏఈ ఆఫీస్ ముందు ధర్నా చేసినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం దురదృష్టకరం అని తెలిపారు. ఈ నిర్లక్ష్యం వల్లనే నిన్న ఇద్దరు విద్యార్థులు బైక్‌పై వెళ్తూ జారి పడిన ఘటన చోటుచేసుకుందని అన్నారు రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సందర్భంలో ఆయన విషయం పట్టించుకున్నప్పటికీ, మా మాటలను పూర్తిగా వినకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరం అని విమర్శించారు.విద్యార్థుల సమస్యలను సీరియస్‌గా తీసుకోకపోవడం యాజమాన్య వైఫల్యమని అన్నారు. దీనికి నిరసనగా విద్యార్థుల భద్రత దృష్ట్యా నిర్మాణ పనులను తాత్కాలికంగా ఆపివేశామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సంపత్,అజయ్,సుధీర్,సతీష్ విజయ్,వెంకటేష్,నందు,సాయి తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలి

## కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్లగొండ, మార్చి 30, మనసాక్షి.**

ఏప్రిల్ ఒకటి నుండి ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ళ నిర్వహణ విషయమై ఇదివరకే జిల్లా అధికారులు, వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన చెప్పారు .అందువల్ల జిల్లా అధికారులందరూ ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ళ నిర్వహణకు సంసిద్ధం కావాలని ఆయన కోరారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఏప్రిల్ 2 న గ్రామసభలు నిర్వహించాలని, అలాగే మున్సిపాలిటీలలో మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనల ప్రకారం గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని చెప్పారు. ఇదివరకు ఆదేశించినట్లు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధి దారుల వివరాలను గ్రామసభలలో చదివి వినిపించాలని, గ్రామసభల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఫోటోలు, వీడియోలతో ప్రజెంటేషన్ ఇవ్వాలని, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు.ప్రజా పాలన పరిధిలోకి రాని పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ఉదాహరణకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులు పొందిన ఉపకార వేతనాల లబ్ధి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి, 6 గ్యారంటీ ల ద్వారా పొందిన లబ్ది అలాగే ధరణి కింద తిరుమలగిరి సాగర్ మండలాన్ని, భూభారతి కింద దేవరకొండ మండలంలో తీసుకున్న పైలెట్ ప్రాజెక్టును, కనగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద సోలార్ రూఫ్ టాప్ ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సైతం ప్రజలకు తెలియజేయాలని, అందువల్ల గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా వారీగా రూపొందించి వెంటనే సిపిఓ కు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ- వేస్ట్ నిర్వహణ వివరాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి పెండెన్సీ ని తగ్గించాలన్నారు. సోమవారం నాటి ప్రజావాణికి మొత్తం 126 ఫిర్యాదులు రాగా,రెవెన్యూ శాఖకు 69,ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు వచ్చాయి.

ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , చండూర్ ఆర్డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా అధికారులు హాజరయ్యారు.

# అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

**నల్లగొండ,మార్చి 30, మన సాక్షి.**



కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశాలకు ఫిక్స్ డు వేతనం 18000 ఇవ్వాలని చలో అసెంబ్లీ వెళ్తున్న ఆశలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డిఅన్నారు. సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఆశాలంతా నల్లగొండ సుభాష్ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా ఫిక్స్ 18 వేల రూపాయల వేతనం ఇస్తామని ప్రకటించిందని గెలిచి రెండున్నర సంవత్సరాలు అవుతున్న హామీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా హామీ అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలను ముందు రోజు రాత్రి ఇండ్ల మీద పడి మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టులు చేశారని, కొంతమంది ఏదో విధంగా హైదరాబాదు వెళ్లిన తర్వాత ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ర్యాలీగా వెళుతున్న ఆశ కార్యకర్తలను, సిఐటియు నాయకులు నిర్బంధించి పోలీసులు సూదులతో గుచ్చడం, గిచ్చడం లాంటి దుర్మార్గర కరమైన విధానాలను అవలంబిస్తూ అక్రమంగా అరెస్టులు చేశారని ఆరోపించారు. ప్రజా పాలన అని చెబుతూ ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలాంటి నిర్బంధ చర్యలు మానుకోకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు ల.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం , జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్ అనురాధ, ఆశా వర్కర్స్ యూనియన్ తిప్పర్తి, కనగల్లు, రాములబండ , నల్లగొండ అర్బన్ లైన్ వాడ, మాన్యంచెల్క, పానగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు పార్వతమ్మ ,కే స్వర్ణ, వజ్రమ్మ, వీరభద్రమ్మ, ప్రేమలత, అనురాధ, జీవనజ్యోతి, ప్రమీల, రాజేశ్వరి, హేమలత, మాధవి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారులి

# కంగ్టి లో బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్



**కంగ్టి , మార్చి 30 మన సాక్షి:-**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి లో 14--15 ఏళ్ల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగమణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడుకుండా ఉండేందుకు దేశంలోని మహిళలందరికీ హెచ్పీవీ వ్యాక్సిన్ ఇస్తున్నట్లు చెప్పారు. 14 ఏళ్ల వయస్సు కలిగిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణరావు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ఉన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**చింతపల్లి. మార్చి 30 మనసాక్షి..**



మహిళాల సంక్షేమానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండల పరిధిలోని తీదేడు (వెంకటంపేట) గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమానంగా రాణించాలని ఆమె అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆమె గుర్తు చేశారు.ఆడబిడ్డ పెళ్లికి సహాయం పుట్టిన బిడ్డ నుండి ఇంటికీ చేర్చేవరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో పథకాలు అమలయ్యాని ఆమె అన్నారు.మహిళలూ తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు...నేలమీద నుండి అంతరిక్షంలోకి వెళ్ళేదాకా మహిళాలదే ఆధిపత్యం నడుస్తుందని ఆమె అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,గ్రామ పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్,సందె లక్ష్మయ్య,మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు మర్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,జూలూరి శ్రీధర్,దాసరి తిరుపతయ్య,శివర్ల రాములు,వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల సత్తయ్య,గంటెల ఆంజనేయులు,సందె శంకర్,ఉడుత చిన్న వెంకటయ్య,పంబాల చెన్నయ్య, కొర్రెడ్డి వడ్డయ్య,సందె బిక్షం,కాటెపాక వెంకటయ్య,పి.ఆర్.టెన్నికల్ అసిస్టెంట్ మల్లేష్,పంచాయతీ కార్యదర్శి బాదిని అశోక్,పీల్డ్ అసిస్టెంట్ పంబాల చంద్రయ్య,వి.బి.కే లు గంటెల ఇందిరా,పంబాల అరుంధతి,సంఘబంధం అధ్యక్షురాలు ఆమనూరి మనీష కుమార్,తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

**కంగ్టి, మార్చి 30, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని జమ్గి (కె) పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన జి. వీరయ్య, ఘనపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు సి. హెచ్. నరేందర్ అకాల మృతి చెందిన ఉపాధ్యాయులకు పిఆర్టియు సంఘ క్రియాశీల సభ్యత్వం ఉన్నందున రాష్ట్ర శాఖ ద్వారా వారి కుటుంబ సభ్యులకు ఆర్థికపరమైన చేయూతగా తక్షణ ఆర్థిక సహాయంగా లక్ష రూపాయల చొప్పున ఇరు కుటుంబాలకు రూ. 2 లక్షల చెక్కులను జి.ప.ఉ.పా పిట్లంలో జరిగిన సమావేశంలో మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియు సంక్షేమ నిధి నుంచి రాష్ట్ర మాజీ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభు చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ అధ్యక్షులు గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారికి ఎల్లవేళలా సంఘ పక్షాన అండగా ఉంటామని పిఆర్టియు క్రియాశీల సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, సంఘ సంక్షేమ నిధి ద్వారా అకాల మరణం సంభవించిన సభ్యుల కుటుంబాలకు చేయూతగా, సభ్యుల సంక్షేమం కోసం తక్షణ ఆర్థిక సహాయంగా రూ.లక్ష అందిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య మాట్లాడుతూ..అవసర సమయంలో ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.కంగ్టి మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర శాఖ స్పందించి త్వరితగతిన ఆర్థిక సహాయపు చెక్కులను అందించినందున జిల్లా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో మృతి చెందిన ఉపాధ్యాయుల ఆత్మశాంతికై 2 నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవిసింగ్,మీర్ కిఫాయత్ అలీ, పిట్లం మండల విద్యాధికారి దేవిసింగ్, కంగ్టి మండల శాఖ అధ్యక్షులు సంగిశెట్టి, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అలీ, పిట్లం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బన్సీలాల్, నారాయణ , మండల బాధ్యులు అంబాజీ, అశోక్, యశ్వంత్, నరేష్, రమేష్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం బాబుకు ఉత్తమ మార్గదర్శి అవార్డు



**మదనపల్లి,మార్చి 30, మనసాక్షి :**

కురబలకోట మండల టిడిపి యువనేత శెట్టి సీతారాం కు ఉత్తమ మార్గదర్శి అవార్డును బహుకరించారు. ఏపీ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేసిన పి4 కార్యక్రమం మొదటి సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా తంబళ్లలపల్లి నియోజకవర్గంలో బంగారు కుటుంబాలకు ఉత్తమ సేవలను అందించినందుకు గాను అంగళ్లకు చెందిన టిడిపి యువ నేత శెట్టి సీతారాంకు ఉత్తమ మార్గదర్శిగా అవార్డును సోమవారం తంబళ్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో తంబళ్లపల్లి ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రెడ్డి అందజేసి సన్మానించారు. సేవలను ఇలాగే మరింత రెట్టింపు చేసి అందరి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు టిడిపి కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాలు రాష్ట్రానికే తలమానికం

**రామసముద్రం మార్చి 30 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు రాష్ట్రానికి తలమానికమని,ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం,స్వామి వారి కళ్యాణం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని క్రమశిక్షణతో ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్టకి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మరియు కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ కి భారీ గజమాలతో సత్కరించి, నియోజవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఒంటిమిట్ట రామయ్యను మంత్రి సవితమ్మ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు దర్శించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి తో కలిసి కళ్యాణ వేదికను పరిశీలించి మరియు రివ్యూ మీటింగ్ కు హాజరై కళ్యాణాన్ని కనీవిని ఎరుగని రీతిలో అందరికీ కనువిందు కలిగేలా నిర్వహించేందుకు వాళ్ళు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రిజర్వాయర్ పనులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**మేడ్చల్ మల్కాజిగిరి మర్చి 30 మనసాక్షి**



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మహేంద్ర హిల్స్ లో 14 కోట్ల 95 లక్షలతో కొనసాగుతున్న 5 ఎంఎల్ రిజర్వాయర్ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, మేకల రాము యాదవ్ పర్యవేక్షణలో స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేకల రాము యాదవ్ మాట్లాడుతూ మల్కాజిగిరి తో పాటు గౌతమ్ నగర్ డివిజన్ ప్రజల దాహార్తి తీర్చడానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరు అనిల్ కుమార్, సిద్ధి రాములు, మర్రి శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, హాబీబ్, సురేష్, మల్లేష్, రాజా, లక్ష్మణ్ చారి, సిద్ధులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధిపై సమీక్ష

**రామసముద్రం, మార్చి 30, మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో లతీఫ్ ఖాన్ పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ గ్రామాలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, వీధిలైట్లు నిర్వహణను పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని,సహజ వనరులను సంరక్షించి ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నారు.గ్రామపంచాయతీలకు పీఎం, నిధులు ఏపీ రాష్ట్ర నిధులు విడుదల చేస్తారని , ఒక పంచాయతీ కి రెండు లక్షలు మంజూరు అయ్యిన వెంటనే ఒక పనికి వినియోగం చేయారాదు కొంత డబ్బులు వీధి లైట్లు, డ్రైనేజి, నీటి కోసం వినియోగించుకోవాలన్నారు, పూజ్య బాపు గ్రామీణ రోజ్ గర్ నిధులను వ్యవసాయ భూములలో మామిడి, జమ్ము నేరేడు, కొబ్బరితోటలు, రోజామొక్కలు నాటి వాటి పెంపుకు వినియోగించు కోవాలన్నారు.చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి, సర్పంచ్ లు రెడ్డెప్పనాయుడు, శుభాష్ పంచాయతీ సెక్రటరీ లు అంగన్వాడీ సిబ్బంది స్వర్ణ గ్రామాల డిజిటల్ అసిస్టెంట్ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

# ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

**బషీరాబాద్ మార్చి 30 మన సాక్షి**



ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలని మైనారులకు వానాలు ఇవ్వద్దు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త అవసరమని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. బషీరాబాద్ గర్ల్స్ హై స్కూల్లో సోమవారం ఎల్ వై ఆర్ వై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్సై మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఎస్సై పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి ఇది ప్రాణాలను రక్షించే ముఖ్యమైన సాధనమని మీ కుటుంబ సభ్యులకు ఇతరులకు తెలియజేయాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని తల్లిదండ్రులకు కూడా దీనిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఈ నేపథంలో అపరిచితుల కాల్స్ సందేశాలు లింకులకు స్పందించకూడదని సూచించారు. వ్యక్తిగత వివరాలు బ్యాంకు సమాచారం ఎవరితోని పంచుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీర్యా నాయక్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోపినగర్‌లో జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

**శేరిలింగంపల్లి 30 మార్చ్ మన సాక్షి**

రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,



బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ , మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ , దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ , కొమరగౌని వెంకటేష్ , పుట్ట వినయ కుమార్ , బెజగం కేశవులు, లీలానంద్ , గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం , పుట్ట శ్రీకాంత్ , గఫూర్, పవన్ , నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధమని,

ఒలంపిక్స్ లోను ప్రాధాన్యతను సంతరించుకున్నదని అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం అభినందనీయమని అన్నారు.

లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చమొళ్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష కుంకుమార్చన





**మిర్యాలగూడ, మార్చి 29, మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపునిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి యాగంలో భాగంగా సోమవారం శ్రీ మహాలక్ష్మి యాగంలో భాగంగా పసుపు, కుంకుమలతో లక్ష కుంకుమార్చన కార్యక్రమం



వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరి జీయర్ స్వామి , శ్రీ శ్రీ శ్రీ త్రిదండి బృందావన జీయర్ స్వామి పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోక కళ్యాణార్థం నిర్వహించే శ్రీ మహాలక్ష్మి యాగంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము, బండారు కుశలయ్య, రేపాల పురుషోత్తం రెడ్డి, గుండా నాగరాజు చీదెళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

**ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఆరోపణలు**

తిరువనంతపురం: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు బీజేపీ పరోక్షంగా మద్దతిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీ యూడీఎఫ్‌కు, సీపీఎం-బీజేపీ కంబైన్‌కు మధ్యే జరగనుందని అన్నారు. పట్టంనాంతిట్ట జిల్లాలోని అదూర్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, కేరళలో యూడీఎఫ్ ఉండకూడదని బీజేపీ కోరుకుంటోందని, ఎందుకంటే కాంగ్రెస్‌కు మాత్రమే జాతీయ స్థాయిలో బీజేపీని సవాలు చేయగలిగే శక్తి ఉందనే విషయం వాళ్లకు బాగా తెలుసునని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో తాము సైద్ధాంతిక పోరాటం చేస్తున్నామని తెలిపారు. విపక్ష నేతలను సెంట్రల్ ఏజెన్సీలు టా÷-గ్గ÷ట్ చేస్తున్నాయని, కానీ ఎల్డీఎఫ్‌పై మాత్రం ఎలాంటి దర్యాప్తులు ఉండవని రాహుల్ విమర్శించారు. తనపై 36 కేసులు పెట్టారని, 55 గంటల సేపు నిర్విరామంగా ప్రశ్నించారని అన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్‌పై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని, కానీ ఇటీవల పాలక్కాడ్ పర్యటనలో శబరిమల అంశాన్ని లేవనెత్తడం మరిచిపోయారని రాహుల్ విమర్శించారు. శబరిమలలోని అయ్యప్ప ఆలయంతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడకపోవడం ద్వారా బీజేపీ, ఎల్డీఎఫ్ కలిసి పనిచేస్తున్నట్టు స్పష్టమవుతోందన్నారు. యూడీఎఫ్ అధికారంలోకి వస్తే ఆలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆహార కల్తీపై ఉక్కుపాదం

వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

# ప్రశాంతంగా సోషల్ పరీక్ష

**రామసముద్రం మార్చి 30 మనసాక్షి**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిభా గాంధీ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ సోషియల్ పరీక్ష సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. పరీక్ష కేంద్రాలను జిల్లా స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను పరిశీలించి విద్యార్థులను తనిఖీ చేశారు.ఎం ఈ ఓ 2ఆంజనేయులు తో అధికారులు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, లత,మహిళా పోలీస్ లు, వైద్య సిబ్బంది 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగు తున్నాయి.జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు ఏపీ మోడల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, కస్తూరిబాగాంధీ ప్రిన్సిపాల్ మస్తాన్ భీ పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలెటర్లకు, సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హెచ్ ఎం చిట్టిబాబు ఏర్పాట్లు చేశారు.

# సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన పట్నం మహేందర్ రెడ్డి

**బషీరాబాద్ మార్చి 30 మన సాక్షి**



బషీరాబాద్ మండలం జీవన్గి మాజీ సర్పంచ్ కోటపు నవనీత సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో దిల్ సిక్ నగర్ శ్రీహిత హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కిడ్నీ మరియు జాండిల్స్ సమస్యలతో ఆయన ఆసుపత్రిలో చేరినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తమ్ముడు సత్యనారాయణ రెడ్డి, ఆసుపత్రికి వెళ్లి సుదర్శన్ రెడ్డిని పరామర్శించి, అక్కడున్న వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ ను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాల్ అడిగి తెలుసుకున్నారు. సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

**బషీరాబాద్ మార్చి 30 మన సాక్షి**




ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలని మైనారులకు వానాలు ఇవ్వద్దు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త అవసరమని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. బషీరాబాద్ గర్ల్స్ హై స్కూల్లో సోమవారం ఎల్ వై ఆర్ వై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్సై మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఎస్సై పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి ఇది ప్రాణాలను రక్షించే ముఖ్యమైన సాధనమని మీ కుటుంబ సభ్యులకు ఇతరులకు తెలియజేయాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని తల్లిదండ్రులకు కూడా దీనిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఈ నేపథంలో అపరిచితుల కాల్స్ సందేశాలు లింకులకు స్పందించకూడదని సూచించారు. వ్యక్తిగత వివరాలు బ్యాంకు సమాచారం ఎవరితోని పంచుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీర్యా నాయక్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని యువకుడు మృతి

**గుర్రంపోడు, మార్చి 30, మన సాక్షి:**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో సోమవారం ఓ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని తానేదార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద బైకును ఆర్టిసి బస్సు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం, గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వడ్లపల్లి అంజిరెడ్డి (23) తన ద్విచక్ర వాహనంపై పనుల నిమిత్తం గుర్రంపోడుకు వచ్చాడు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో, దేవరకొండ నుంచి నల్గొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు తానేదార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద అతని బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు అంజిరెడ్డికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానిక ఎస్సై ఎన్. వెంకన్న సమాచారం అందుకున్న వెంటనే వివరాలు సేకరించారు. మృతుని తండ్రి వడ్లపల్లి మణిపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతితో సింగరాజుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కళ్లముందే ఎదుగుతున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో బలికావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

**వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి**

**గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ**

హైదరాబాద్:జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి..



ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. ఇలా ఉద్యోగులను కొత్త జిల్లాల వారీగా సర్దుబాటు చేయడానికి జీవో నం.317 తీసుకు వచ్చారు. . 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు.

# గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

**ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ**

హైదరాబాద్: గిగ్ వర్కర్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. గిగ్ వర్కర్ల బిల్లును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ లో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి వివేక్.. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామని అన్నారు. గిగ్ వర్కర్లతో స్వయంగా మాట్లాడి డ్రాఫ్ట్ బిల్లు రెడీ చేశామని అన్నారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల డ్రాఫ్ట్ బిల్లుపై కంపెనీలతో 5 సార్లు మీటింగులు పెట్టామని...చట్టం తీసుకొస్తే కంపెనీలకు ఎలాంటి నష్టం ఉండదని వివరించామన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అండగా స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామన్నారు వివేక్. మొదటిసారి తప్పు చేస్తే రూ. 50 వేలు, రెండోసారి రూ. లక్ష, మూడోసారి తప్పు చేస్తే రూ. లక్షా 50 వేలు పెనాల్టీ విధిస్తామని స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిర్యాదుల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గిగ్ కార్మికుల రిజిస్ట్రేషన్, పర్యవేక్షణకు 'సామాజిక భద్రత , సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తారు. ఇందులో మహిళలు, దివ్యాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది.ప్లాట్‌ఫాం ఆధారిత కార్మికులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐడీ) కేటాయిస్తారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి అందుతాయి. అగ్రిగేటర్లు (సంస్థలు) జరిపే లావాదేవీల నుంచి 1శాతం నుంచి 2 వరకు నిధులను సేకరించి, వాటిని సంక్షేమ నిధికి జమ చేస్తారు. ఈ నిధిని కార్మికుల బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ , పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలకు ఉపయోగిస్తారు. యాజమాన్యాలకు, కార్మికులకు మధ్య వచ్చే తగాదాలను పరిష్కరించేందుకు బలోపేతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. ఇబ్బందుల నివారణకు ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు పనిచేస్తాయి. కార్మికులను పనిలో నుంచి తొలగించినా లేదా పేమెంట్లు ఆపేసినా.. తక్షణమే ఫిర్యాదు చేసేందుకు 'ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు' జిల్లా స్థాయి అధికారులతో కూడిన యంత్రాంగం ఉంటుంది.

ఇంతకాలం యాప్ కంపెనీలు ఏ ప్రాతిపదికన ఆర్డర్లు ఇస్తున్నాయి, పేమెంట్లు ఎలా లెక్కిస్తున్నాయి అనే దానిపై స్పష్టత ఉండేది కాదు. ఇకపై యాప్ కంపెనీలు ఇష్టమొచ్చినట్లు రేట్లు తగ్గించడం, కార్మికులను ఇబ్బంది .

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.